గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎస్. రవికుమార్

సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య : 311/2015

ఉత్తర్వు: ( తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథన్)

II అదనపు ఛీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ వారు ఐ. ఎ . సంఖ్య 412/2015 లోని ఓ.ఎస్. సంఖ్య. 131/2015 లో తేదీ: 20-03-2015 నాడు జారీ చేసిన ఉత్తరువుకు వ్యతిరేకముగా ఈ అప్పీలు దాఖలు చేయబడినది. సూట్ లో వాదులు రూ.3,20,00,000 ( మూడు కోట్ల ఇరవై లక్షల రూపాయలు)ల విలువైన ఈక్విటీ షేర్లను హక్కుగా ప్రకటించినందుననూ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ వారికి కుదువ పెట్టినందునను ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ వారు అట్టి షేర్లను హక్కుగా ప్రకటించినందుననూ అట్టి షేర్ల బదిలీని రికార్డు చేయకుండా మెసర్స్ దక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ నిరోధించుచూ, అట్టి ఉత్తర్వు నొసగిరి. తేదీ 16-04-2015 నాడు ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ లిమిటెడ్ వారు వారి ప్రతి ప్రమాణ పత్రము (కౌంటర్ అఫిడవిట్) క్రింద కోర్టులో దాఖలు చేసిరి.

అప్పీలుదారు తరుపు న్యాయవాది శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి, శివకుమార్ చద్దా వర్సెస్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ మరియు ఇతరులు కేసులో సుప్రీం కోర్టువారిచ్చిన తీర్పుపై ఆధారపడిరి. ఆ తీర్పులో, కోర్టు ఏక పక్ష (ఎక్స్ పార్టీ) ఉత్తర్వును జారీ చేసినపుడు అట్టి ఉత్తర్వు రెండు వారాల వరకే అమలులో వుండునని ఆదేశాలివ్వాలనీ, *ఆ సమయములో* ప్రతివాదులకు దరఖాస్తు నకలు తో పాటు ప్లయింట్ మరియు అవసరమైన పత్రములు

అందించాలని తీర్మానించిరి. ఇక్కడ అప్పీలుదారుని కేసులో క్రింది కోర్టు ఎక్స్ పార్టీ నిషేధాజ్ఞ ఉత్తర్వును జారీ చేసి, ఎంతవరకు అట్టి ఉత్తర్వు అమలు లో ఉండాలనే సమయమును నిర్ధారించలేదు.

సివిల్ ప్రొసీజర్ కోడ్ యొక్క ఆర్డర్ 3-ఎ దరఖాస్తును నిర్ణయించడానికి దిగువ కోర్టు సరిగానే పేర్కొనేను, మరియు అతడు ఈ కోర్టు వారు ఒక నెల *వ్యవధిలో ఐ.ఎ* ను పరిష్కరించాలని క్రింది కోర్టు వారికి ఆదేశాలివ్వలని మనవి చేసెను. నిషేధాజ్ఞ ఉత్తర్వు ఇచ్చి, సుమారు మూడు నెలల కాలము గడిచింది మరియు క్రింది కోర్టులో అప్పీలుదారు ప్రతి ప్రమాణ పత్రము వేసి దాదాపుగా రెండు నెలలు గడిచింది.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి రెండు వారాల్లోగా ఐఎను విని పరిష్కరించుటకు క్రింది కోర్టును ఆదేశించుటను కోరగా, ప్రతివాదులు నెం.1 మరియు 2 ల యొక్క విద్యావంతుడైన న్యాయవాది శ్రీ వేదుల వెంకట రమణ, అతి శీఘ్రముగా క్రింది కోర్టు విని పరిష్కరించుటకు న్యాయముగానే ఐ.ఏ ను ఒక నెల కాలపరిమితిని నిర్ధారించుటను కోరెను.

అటువంటి పరిస్థితులలో క్రింది కోర్టు వారు ఐ.ఎ.సంఖ్య 412/2015 లోని ఓ.ఎస్.సంఖ్య 131/2015 ను వీలైనంత త్వరగా, ఎట్టి పరిస్థితి లోనూ ఈ ఉత్తర్వు నకలు అందిన తేదీ నుండి 3 నెలలు మించకుండా పరిష్కరించాలని క్రింది కోర్టును ఆదేశించుట సముచితమని మా అభిప్రాయము.

ఆ ప్రకారము సివిల్ మిసిలేనియస్ అప్పీలు పరిష్కరించబడెను.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే కూడా పరిష్కరించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

10 జూన్,2015.